**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 31.03.2024** **సమయం: 1310 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు ఈ రోజు మూడు జిల్లాల్లో పర్యటిస్తున్నారు.**

**2. బీఆర్ఎస్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరారు.**

**3.రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నిరంతరాయం సాగేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.**

**4.రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఈ రోజు ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నారు.**

KCR

-మాజీ ముఖ్యమంత్రి, బి ఆర్ యస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ రావు రాష్ట్రంలో 3 జిల్లాల్లో పర్యటన భాగంగా కొద్ది సేపటి క్రితం జనగాం చేరుకున్నారు. ఆ ప్రాంతంలో ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్నారు. అనంతరం సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కూడా ఆయన పర్యటిస్తారు. సాగునీటి కొరత, భూగర్భ జలాలు అడుగటంటం వల్ల జరిగిన నష్టాలను అంచనా వేసే ప్రయత్నం వేస్తారని ఆ పార్టీ నేతలు తెలిపారు. కాగా ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో బి ఆర్ యస్ ఓటమి పాలైన తర్వాత కె.చంద్రశేఖర్ రావు మొదటిసారి జిల్లాలను పరిశీలిస్తున్నారు.

-పీటీసీ-జనగామ, నల్లగొండ

కడియం

-బీఆర్ఎస్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్యఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిద్దరు  పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి , పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి  దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.  వరంగల్ లోక్ సభ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖరారైన కావ్య, ఆ వెంటనే మనసు మార్చుకొని కాంగ్రెస్ లో చేరారు. కాగా గత మూడు రోజులుగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు పెరిగాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ కె.కేశవరావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇప్పటికే కాంగ్రెస్ లో చేరారు.

డెస్క్

సీఎం సమీక్ష

-విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అవసరానికి తగినంత విద్యుత్  అందుబాటులో ఉన్నందన సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీటి కొరతను ప్రణాళికాబద్ధంగా అధిగమించాలని సూచించారు.విద్యుత్, నీటి సరఫరాలపై ఆయన నిన్న అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో  గత రెండు వారాలుగా  రోజు 14 వేల నుంచి 15 వేల  మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటోందని,  ఆ మేరకు విద్యుత్ సరఫరార ప్రణాళిక రూపొందించుకోవాలని  చెప్పారు. స్థానికంగా అందుబాటులో ఉన్న బోర్లు, బావులను జూన్ వరకు తాగునీటి అవసరాల కోసం వినియోగించుకోవాలని తెలిపారు. వాటర్ ట్యాంకరు కావాలని  కోరిన వారికి  వెంటనే సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సంబంధిత

అధికారులను ఆదేశించారు. సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు అవసరాన్ని బట్టి క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు.

-- డెస్క్

**BHARAT RATNA - ADVANI**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాజీ ఉప ప్రధానమంత్రి లాల్ కృష్ణా అడ్వాణీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేశారు. రాష్ట్రపతి కొత్త ఢిల్లీలోని అడ్వాణీ నివాసానికి వెళ్ళి కొద్ది సేపటి క్రితం ఈ పురస్కారాన్ని అందించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

--NSD

దీక్ష

-పెద్దపల్లి జిల్లాలో పంట పొలాలకు నీరందక ఎండిపోవడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన 36 గంటల రైతు నిరసన దీక్ష నేడు కూడా కొనసాగుతోంది. నిన్న ఉదయం 8 గంటలకు ప్రారంభించిన ఈ నిరసన దీక్ష నేటి రాత్రి 8 గంటల వరకు కొనసాగనుంది. దీక్షా శిబిరం వద్ద కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఒక ప్రక్క కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడుతూ మరో ప్రక్క గత 10 సంవత్సరాలుగా రైతులకు ఎక్కడ కూడా ఇబ్బందిలేకుండా సాగు నీరు, త్రాగునీరు విద్యుత్ అందించిన

ఘనత  మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ది అన్నారు. కె సి ఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందిని అన్నారు.  దీక్ష లో మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధు ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు  పాల్గొన్నారు.

--పీటీసీ, కరీంనగర్

**ముంపు గ్రామాలు :**

-రాజన్న సిరిసిల్లా జిల్లా బోయినపల్లి మండలంలోని మిడ్ మానేరు ప్రాజెక్టులో ముంపునకు గురి అయిన వేములవాడ, బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగెళ్ళపల్లి మండలాలోని 12 గ్రామాల మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్టు మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఈ గ్రామాల్లోని 16వందల మంది మత్స్యకారులకు కేజ్ కల్చర్ కింద సబ్సిడీపై రుణాలు అందజేస్తామని చెప్పారు. ఒక్కొక్క యూనిట్ కు 3 లక్షల రూపాయల వంతున రుణం అందజేస్తామని చెప్పారు.

..... పీటీసీ, రాజన్న సిరిసిల్లా జిల్లా

ఆస్తి పన్ను

-వరంగల్ జిల్లాలో  ఆస్తి పన్ను చెల్లింపుపై 90 శాతం వడ్డీ మాఫీ సదుపాయం  ఈ రోజుతో ముగుస్తుందని  గ్రేటర్ వరంగల్ కమిషనర్  అనిసుర్ రషీద్ తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరానికి వసూలు చేయాల్సిన పన్నుల లక్ష్యం 92 కోట్ల 95 లక్షల రూపాయలు కాగా, ఇప్పటివరకు  73.19 శాతం,అంటే  68 కోట్ల మూడు లక్షల రూపాయలు వసూలయ్యాయని చెప్పారు. ఈ రోజు  ఆదివారం సెలవుదినం నాడు  కూడా గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా 12 ఈ సేవా కేంద్రాలతో పాటు రెవెన్యూ సిబ్బంది పన్నులు స్వీకరిస్తున్నారని చెప్పారు.

-- పీటీసీ....వరంగల్

ఖజానా  కార్యాలయాలు

-సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర ఖజానా కార్యాలయాలు ఈరోజు కూడా  పని చేస్తున్నాయని  రాష్ట్ర ఖజానా ఉపసంచాలకులు ఎం కవిత తెలిపారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజున జిల్లాలోని అన్ని ఖజానా శాఖ కార్యాలయాలు సాయంత్రం 6 గంటలవరకు తెరిచి ఉంటాయని తెలిపారు.

--పీటీసీ....సంగారెడ్డి

ఈస్టర్ లీడ్

-రాష్ట వ్యాప్తంగా క్రైస్త సోదరులు, క్రీస్తు పునరుత్థాన దినం ఈస్టర్ వేడుకను ఈ రోజు ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రత్యేక ప్రార్థనల కోసం చర్చిలకు రలివస్తున్నారు. భక్తులు కృతజతా ప్రార్థనలు నిర్వహించేందుకు చర్చిల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చాలా మంది ఈ రోజు బాప్టిజం తీసుకుంటున్నారు. ఉపవాస దీక్షను విరమిస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లోని చర్చిల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు.

--డెస్క్

ఈస్టర్ -మెదక్

- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ జిల్లా సీఎస్ఐ చర్చిలో ఈస్టర్ వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఈ వేకువ జాము నుంచే కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గీతాలు ఆలపించారు. మెదక్ జిల్లా నుంచే కాక రాష్ట్ర నలుమూలలు, ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈస్టర్ ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన శిలువ వద్ద మహిళలు కొవ్వొత్తులు వెలిగించి స్మరించుకున్నారు.

-- డెస్క్

ఈస్టర్-మహబూబ్ నగర్

-మహబూబ్ నగర్ జిల్లాలోని కల్వరి కొండపై క్రైస్తవ సోదరులు ఈస్టర్‌డే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తు ప్రేమస్వరూపుడని, శిలువ మరణం పొందిన ఆయన మానవాళిని రక్షించేందుకు తిరిగి అవతరించాడని పాస్టర్ వరప్రసాద్ సందేశం వినిపించారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గం ఆ పార్టీ అభ్యర్థి డీకే అరుణ ఈ

కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.. మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

--పీటీసీ, మహబూబ్ నగర్

ఇంటర్ క్యాలెండర్

-ఇంటర్మీడియల్ బోర్డు2024-25 విద్యా సంవత్సరానికి జూనియర్ కళాశాలలకు అకడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసింది. వేసవి సెలవుల అనంతరం జూన్ 1వ తేదీన కళాశాలలు పునః ప్రారంభమవుతాయి. అక్టోబర్ 6 నుంచి 13వ తేదీ వరకు దసరా సెలవులు, వచ్చే ఏడాది జనవరి 11 నుంచ 16 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని అందులో పేర్కొంది. అలాగే వచ్చే సంవత్సరం మార్చి30 నుంచి మే 31 వరకు వేసవి సెలవులు ఉంటాయి. కాగా, ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి రేపటి నుంచి వేసవి సెలవులు అమల్లోకి వస్తాయి.

--ప్రెస్ నోట్

ఉష్ణోగ్రతలు..

-రాష్ట్రంలో ఈరోజు కూడా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ దిశగా వేడి గాలులు వీచే అవకాశం ఉందని ఆ విభాగం అధికారులు పేర్కొన్నారు. నిన్న నల్గొండ జిల్లా వేములపల్లే, నిడమానూరు

మండలాల్లో 42.7, 42.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ నగరంలో ఈ నెలలో నిన్న అత్యధికంగా 42. 4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

-- డెస్క్

కంపెనీ సెక్రటరీలు

-దేశంలో ప్రస్తుతం 72 వేల మంది కంపెనీ సెక్రటరీలు ఉన్నారని, 2047 నాటికి 2 లక్షల మంది అవసరమవుతారని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) జాతీయ అధ్యక్షుడు బి.నరసింహన్ అన్నారు. ఐసీఎస్ఐలో ఏటా సుమారు 14 వేల మంది నమోదవుతున్నారని, ఈ సంవత్సరం అది రెట్టింపు కావచ్చని నిన్న హైదరాబాద్ లో ఒక కార్యక్రమంలో చెప్పారు. తమ సంస్థకు దేశ వ్యాప్తంగా 141 విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు ఉన్నాయని, త్వరలో ఉస్మానియా విశ్వవిద్యాలయంతో కూడా ఒప్పందం కుదుర్చుకుంటామని ఆయన వివరించారు.

-- డెస్క్

స్వీప్ కోర్ కమిటి

-లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే చర్యల్లో భాగంగా రాజన్నసిరిసిల్లా కలెక్టర్ ఖీమ్యా నాయక్ నిన్న స్వీప్ కోర్ కమిటీతో సమావేశమయ్యారు. జిల్లాలోని 2 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 4 లక్షల 70 వేల పైచిలుకు ఓటర్లలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోనేలా విస్తృతంగా ప్రచారం చేయాలని

అన్నారు. డిసెంబర్ లో  జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సిరిసిల్ల జిల్లాలో 77.71% పోలింగ్ నమోదు అయిందని చెప్పారు.

--పీటీసీ...రాజన్న సిరిసిల్ల

**DAY IPL CRICKET**

-IPL క్రికెట్ లో మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ – సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య, రాత్రి 7 గంటల 30 నిమిషాలకు విశాఖపట్టణంలోని వై యస్ రాజశేఖర్ రెడ్డి స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ – చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య పోటీలు జరగనున్నాయి.

--NSD